జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - వర్కింగ్ ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 1-12-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 180 పేజీలు: 8 వెల : రూ.7

# హైవేపై.. విషాదం





* టైరు పంక్చర్‌తో డివైడర్ పైనుంచి ఎగిరి లారీని ఢీకొన్న కారు
* స్పాట్‌లోనే నలుగురు సిక్కోలువాసులు మృతి
* భోగాపురం మండలం పోలిపల్లి వద్ద ఘటన
* నగరంలో విషాద ఛాయలు

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 30 (వార్త):** మేనమామను ఎయిర్‌పోర్టు నుంచి తీసుకువచ్చేందుకు ఒకరు, బ్యాంకు పరీక్ష రాసేందుకు వెళుతున్న భార్యకు తోడుగా భర్త, వీరిని కారులో డ్రాప్ చేస్తున్న డ్రైవర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. వివరాల్లోకి వెళితే... అమెరికాలో ఉంటున్న బావాజీనాయుడు కుమారుడు బాలాజీ శనివారం విశాఖపట్నం ఎయిర్‌పోర్టుకు వస్తున్నారు. ఆయనను తీసుకువచ్చేందుకు శ్రీకాకుళం నుంచి బాలాజీ మేనల్లుడు గౌడి వెంకటరమణ కౌశిక్ తన ఫార్చ్యూనర్ కారులో డ్రైవర్ జయేశ్‌తో బయలుదేరారు. మిత్రుడు వడ్డి అభినవ్ భార్య మణిమాలకు విశాఖలో బ్యాంకు పరీక్ష ఉండడంతో వారు కూడా ఇదే కారులో ఉదయం బయలుదేరారు. విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి వద్ద రోడ్డుపై వర్షపునీరు కారణంగా కారు సర్రున జారి డివైడర్‌ను తాకింది. టైరు పంక్చర్ కావడంతో ఆవలి రోడ్డుపైకి ఎగిరిపడింది. అదే సమయంలో విశాఖ నుంచి శ్రీకాకుళం వైపు వెళుతున్న లారీని ఈ కారు ఢీకొంది. దీంతో కారులో ఉన్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న విజయనగరం ఏఎస్పీ పి.సౌమ్మలత, సీఐ ఎన్వీ ప్రభాకర్, ఎస్ఐలు వి.పాపారావు, పి.సూర్యకుమారి ఘటనా స్థలానికి వచ్చారు. కారులో నుంచి మృతదేహాలను బయటికి తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఎన్వీ ప్రభాకర్ తెలిపారు. శ్రీకాకుళంలోని పేర్లవారి వీధిలో బంగారు ఆభరణాల వ్యాపారాన్ని తండ్రి వాసుదేవరావుతో కలిసి గౌడి కౌశిక్ చేసుకుంటున్నాడు. ఏడాది క్రితం కౌశిక్‌కు వివాహమైంది. శ్రీకాకుళంలో లియో మెడికల్స్ ల్యాబ్‌ను తన తండ్రి వడ్డి మన్మథతోపాటు అభినవ్ చూసుకుంటున్నారు. అభినవ్‌కు మూడేళ్ల కిందట మణిమాలతో వివాహమైంది. వీరికి రెండేళ్ల వయసున్న కుమారుడు ఉన్నాడు. దంపతులిద్దరూ మృతి చెందడంతో కుటుంబీకులు కన్నీరుమున్నీరవుతున్నారు. కారు డ్రైవర్ మెడి జయేశ్ శ్రీకాకుళం నగరంలో నివాసముంటున్నాడు. సున్నపువీధిలో ఆమె తల్లి టీస్టాల్ నిర్వహిస్తూ జయేశ్‌ను పెంచింది. కుమారుడు మృతితో ఆమె రోదనలు మిన్నంటాయి.

# ఒంటరి ఇళ్లే టార్గెట్

* ముగ్గురు దొంగలను పట్టుకున్న పోలీసులు
* 33.50 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నాం
* ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి
* పోలీసులకు అభినందన



**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 30 (వార్త):** జిల్లాలో ఒంటరి ఇళ్లు, మహిళలను టార్గెట్‌గా చేస్తూ దొంగతనాలు చేస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, వారి నుంచి సుమారు 33 లక్షలు విలువైన 33.50 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ముగ్గురు దొంగలను మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లావేరు మండలం అదపాక గ్రామానికి చెందిన పిన్నింటి సంతోష్, గట్టి ఆనంద్, తాలాడకు చెందిన రాగోలు రాంబాబుతో మరో ముగ్గురు కలిసి ఆమదాలవలస, సరుబుజ్జిలి, పొందూరు, బూర్జ, జలుమూరు, నరసన్నపేట, ఎచ్చెర్ల, శ్రీకాకుళం రూరల్, టెక్కలి పోలీస్‌స్టేషన్ల పరిధిలో దొంగతనాలు చేశారన్నారు. అలాగే విజయనగరం జిల్లాలో కూడా చోరీలకు పాల్పడ్డారని తమ విచారణలో బయటపడిందన్నారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను ఒడిశాలోని పర్లాకిమిడిలో విక్రయించేందుకు వెళుతుండగా సరుబుజ్జిలి జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న పిన్నింటి సంతోష్, రాగోలు రాంబాబులను అక్కడి పోలీసులు పట్టుకుని విచారించగా ఈవిషయాలు బయటపడ్డాయన్నారు. వీరు పథకం ప్రకారం రాత్రి సమయాల్లో కారును అద్దెకు బుక్ చేసుకునేవారని, ఏ గ్రామంలో దొంగతనం చేస్తారో అక్కడి పొలిమేరలో కారును ఉంచుతారన్నారు. గ్రామంలోని నడుచుకుని వెళ్లి నిద్రిస్తున్న మహిళలు మెడలో బంగారు ఆభరణాలు తెంపుకొని పారిపోవడం, తాళాలు వేసి ఉన్న ఇళ్లను వెతుక్కుని అనువుగా ఉన్న ఇంటి తాళాలను పగులగొట్టి లోపాలికి ప్రవేశించి బంగారు, వెండి వస్తువులు, డబ్బులను దొంగిలిస్తారన్నారు. గతంలో పిన్నింటి సంతోష్ వేరే వ్యక్తులతో కలిసి చేసిన 20 నేరాలకు పాల్పడ్డాడని ఎస్పీ తెలిపారు. డీఎస్పీ సీహెచ్ వివేకానంద ఆధ్వర్యంలో సీసీఎస్ సీఐ వి.సూర్యచంద్రమౌళి, శ్రీకాకుళం రూరల్ సీఐ పైడపునాయుడు, నరసన్నపేట సీఐ జె.శ్రీనివాసరావు, ఆమదాలవలస సీఐ పి.సత్యనారాయణ, సరుబుజ్జిలి ఎస్ఐ ఎస్.బాలరాజు, నరసన్నపేట ఎస్ఐ సీహెచ్ దుర్గాప్రసాద్, సీసీఎస్ ఎస్ఐలు కె.కృష్ణప్రసాద్, కె.మధుసూదనరావు, పోలీసు సిబ్బంది శ్యామ సుందరరావు, రాజు, భాస్కర రావు, శ్రీను, సురేష్,



విజయ కుమార్, హరీష్‌లు ఈ దొంగలను పట్టుకున్నారన్నారన్నారు. వీరిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

**గంజాయిని జిల్లాలో పూర్తి స్థాయిలో అరికట్టాలి**

అపరిష్కృతంగా ఉన్న మహిళ,చిన్నారుల వేధింపులు సంబంధించిన కేసులపై దృష్టి కేంద్రీకరించి వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేయాలని, జిల్లాలో గంజాయిని పూర్తి స్థాయిలో అరికట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అదేశించారు. శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో నెల వారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

# సౌదీలో.. నరకయాతన

* ఉపాధి నిమిత్తం వెళ్లిన జిల్లావాసులు
* రెండు నెలలుగా జీతాలు ఇవ్వని కంపెనీ యాజమాన్యం
* పస్తులుంటున్నట్టు కుటుంబీకులకు సమాచారం
* ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కుటుంబీకులకు ఫోన్లు
* ఆందోళనలో కుటుంబీకులు

**పలాస, నవంబర్ 30 (వార్త):** టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజక వర్గాలకు చెందిన సుమారు 30 మంది సౌదీలో నరకయాతన పడుతున్నారు. పొట్టకూటి కోసం వారంతా ఇచ్ఛాపురం, పూండిలోని ఇనిస్టిట్యూట్ ద్వారా సౌదీలోని కొంబన్ అనే కంపెనీలో పనిచేసేందుకు వెళ్లారు. అక్కడ రెండు నెలలుగా పని చేయించుకున్న కంపెనీ యాజమాన్యం జీతాలు ఇవ్వకపోవడంతో వారు నానాఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారు తమ వెంట తీసుకువెళ్లిన డబ్బులతో చాలీచాలని తిండి తింటూ జీవనం సాగిస్తున్నారు. నాలుగు రోజులుగా చేతుల్లో డబ్బులు లేక ఆకలితో అలమటిస్తున్నామని వారు తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. కంపెనీ యాజమాన్యానికి వారు అడిగితే మీరేం చేసు కుంటారు చేసుకోండని, మీ దేశానికి ఎలా వెళ్తారో చూస్తామని బెదిరిస్తున్నారని వాపోయారు. ఏం చేయాలో తెలియక దిక్కుతోచనా స్థితిలో ఉన్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంపించిన ఇనిస్ట్యూట్ వారికి ఫోన్లో అడిగితే మేము పంపించిన వరకే మా బాధ్యత తర్వాత మాకు సంబంధం లేదని వారు చేతులెత్తేశారని వాపోయారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ దృష్టికి తీసుకు వెళ్లాలని తల్లిదండ్రులను కోరారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం


## రిటైర్డు విద్యాశాఖాధికారి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**పోలాకి, నవంబర్ వార్త (30):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యారబాటి వాసుదేవరావు మాస్టర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పరామర్శించి సంతాపం తెలిపారు. పోలాకి పంచాయతీ వెదుల్లవలస గ్రామంలో వాసుదేవరావు మాస్టారు కుటుంబం ఉంటుంది. సంతాపం తెలిపిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భైరి భాస్కరరావు, మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు, శివాల అనిల్ కుమార్, చిట్టి ఉన్నారు.



# అవ్వతాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం





*** ఎమ్మెల్యే కూన రవికుమార్**
*** తోటాడలో పింఛన్లు పంపిణీ**

**ఆమదాలవలస, నవంబర్ 30 (వార్త):** అవ్వతాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, వారికి ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తూ ఆదుకుంటుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం తోటాడ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. డిసెంబరు 1 తేదీ ఆదివారం కావడం, సెలవు దినం కావడంతో ముందురోజే పింఛనుదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, హనుమంతు బాలక్రిష్ణ, తాండ్ర హరిబాబు, తమ్మినేని నాని, హనుమంతు సాగర్ కుమార్, నూక శ్రీనివాసరావు, సనపల సుధాకర్, బెండి రాము, తోటాడ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే చైర్మన్ కుర్చీలో కూర్చోను

*** మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు * ప్రోటోకాల్ ఉల్లంఘనను నిరసిస్తూ వైసీపీ కౌన్సిలర్లు వాకౌట్**




**పలాస, నవంబర్ 30 (వార్త):** ప్రోటోకాల్ ఉల్లంఘన, సభ్యుల అభిప్రాయాలు తెలుసుకోకుండా అజెండాలో అభివృద్ధి కార్యక్రమాలు పెట్టడాన్ని నిరసిస్తూ వైసీపీ కౌన్సిలర్లు డిసెంట్ తెలియజేసి, సమావేశాన్ని వాకౌట్ చేసి వెళ్లిపోయారు. అంతకు ముందే ప్రోటోకాల్ ఉల్లంఘనపై సభ్యులు లేవనెత్తిన అంశంపై మున్సిపల్ ప్రథమ పౌరుడిగా తాను బాధితుడేనని, ప్రోటోకాల్ ఉల్లంఘన మరోసారి జరిగితే తాను కూడా చైర్మన్ కుర్చీలో కూర్చోకుండా నిరసన తెలుపుతానని చైర్మన్ బల్ల గిరిబాబు స్పష్టం చేశారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. అజెండా ప్రారంభించిన వెంటనే కౌన్సిలర్లు కర్రి మాధవరావు, దుర్గా శంకర్ పండా, గుజ్జు జోగారావు, పప్పల ప్రసాద్, బెల్లాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా మున్సిపాలిటీలో పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు అజెండాలో పొందుపరిచారని, అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, అయితే 15వ ఆర్థిక సంఘం నిధులపై కౌన్సిలర్లతో ముందుగా ఒక సమావేశం ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు కూడా తీసుకోవాలన్నారు. కౌన్సిలర్లు అనే గౌరవం లేకుండా ఇష్టారాజ్యంగా పనులు పెట్టారని, అందులో గతంలో జనరల్ ఫండ్ ద్వారా అమోదం పొందిన పనులు, ఒక వార్డును మరో వార్డుగా మార్చి పనులు అజెండాలో పెట్టారని, రూ.85 లక్షలు నిధులు వస్తే ఒక్కో వార్డుకు లక్ష రెండు లక్షలు పనులు చేపట్టడం కూడా సరికాదన్నారు. ఎంత అర్జెంట్ అయినా గంట ముందు అత్యవసర సమావేశం నిర్వహించే అవకాశం ఉందన్నారు. ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ ఎన్.రామారావు సమాధానం చెబుతూ నిధులు వెనక్కి మళ్లే అవకాశం ఉందనే భావనతో సమయం లేకపోవడంతో సమాచారం లేకుండా తాము పంపించడం జరిగిందని తెలిపారు. దీనిపై చైర్మన్ బల్ల గిరిబాబు మాట్లాడుతూ అదే విషయం తాను కూడా అడిగానని, అర్జెంట్గా పంపాల్సి ఉందని చెప్పారని, కౌన్సిలర్లకు తెలియజేయక పోవడం తప్పేనన్నారు. తనకు ఎమ్మెల్యే శిరీష కూడా ఫోన్ చేసి మీతో చర్చించి పనులకు సంబంధించి ఆమోదం చేయాలని చెప్పారని, అయితే సమయం లేకపోవడంతో తాను సంతకం చేయాల్సి వచ్చిందన్నారు. దీనిపై వైసీపీ సభ్యులు 1 నుంచి 4 అంశాలు వరకు తాము డిసెంట్ తెలియజేసి, వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. అనంతరం వైసీపీ మహిళా కౌన్సిలర్లు దువ్వాడ సత్యవతి మాట్లాడుతూ వార్డులలో పింఛన్లు పంపిణీ నుంచి అన్ని కార్యక్రమాలకు కౌన్సిలర్లను పక్కన పెట్టి టిడిపి రౌడీ బ్యాచ్ లు పంపిణీ చేస్తున్నారని అటువంటప్పుడు తాము కౌన్సిలర్లుగా ఎందుకు ఉండాలని అగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వైసీపీ కౌన్సిలర్లు అంతా పోడియం ముందుకు వచ్చి ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ గుజ్జు జోగారావు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి అయినా మేదరివీధి రోడ్డు వేసి ఉంటే బాగుండేదన్నారు. అదే విదంగా పారిశుధ్య కార్మికులు మృతి చెందిన వారికి ఏడాది జీతాలు పెండింగ్ లో ఉండిపోయానని పదే పదే విషయాన్ని లేవనెత్తిన పట్టించుకోవడం సరికాదన్నారు. కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 15 ఆర్థిక సంఘం నుంచి ఒక్క పని కూడా మా వార్డులో పెట్టలేదని, తమ వార్డులో సమస్యలు లేవా అని ప్రశ్నించారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, మాట్లాడుతూ ప్రోటోకాల్ ఉల్లంఘన అనేది చాలా తప్పిదమని, అధికారులు వాటిని చూసుకోవాలన్నారు. ప్రోటోకాల్ ఉల్లంఘన, కౌన్సిలర్లు చెప్పకుండా పనులు చేపట్టడంపై కౌన్సిలర్లు హక్కులు కాలరాస్తున్నారని వైకాపా సభ్యులు పెద్దగా నినాదాలు చేసి వాకౌట్ చేసి బయటకు వెళ్లి కార్యాలయం బయట కూడా నినాదాలు చేశారు. సభ్యులంతా వెళ్లిపోవడంతో డిసెంట్ ఇచ్చిన 1 నుంచి 4 అంశాలు రద్దు చేసి మిగిలిన అంశాలను ఆమోదించినట్లు చైర్మన్ గిరిబాబు ప్రకటించారు. ఈ సమావేశంలో బోర చంద్రకళ, బి.సుజాత, బల్ల రేవతి, శార్వాన గీత, పోతనపల్లి ఉమాకుమారి, దుర్గాశంకర్ పండా, పప్పల ప్రసాద్, కర్రి మధవరావు, కో ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్ పాల్గొన్నారు.

# పలాసలో మండలస్థాయి క్రీడా పోటీలు

**పలాస, నవంబర్ 30 (వార్త):** పలాస క్రీడా మైదానంతో మండల స్థాయి క్రీడాపోటీలు. శనివారం జరిగాయి. ఈ పోటీలను మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రతినిధి డి. దాశరధి, జి. మల్లేశ్వరరావు, మల్లా భద్రయ్య, టి.రవిశంకర గుప్తా, టి.చిట్టిబాబు, కె.రాతయ, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు పి.తవిటయ్య, సీహెచ్. పద్మలోచనం, ఎస్.చంద్రశేఖర, ఎస్.రామారావు, బి.శంకరరావు, ఆర్.శ్రీనివాసరావు, సీహెచ్ రాంజీ, వై. కె.హరనాద్, టి.గణేష్, ఉ.సంతోష్, భోగారావు, రంజిత్ పాల్గొన్నారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో బాలికల కబడ్డీలో ఎం.జే.పీ. పలాస, జడీహెచ్ సూల్-రంగోయి, బాలుర ఖోఖోలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల - పలానా, బాహ్మణతర్లా, వాలీ జాతలో ప్రభుత్య ఉ్నత పాఠశాల- పలాపు బొడ్డిపాడు ఎంపి కయాయి. ఖజానియర్స్ విభాగంలో బాలికల ముడ్లతో ఇజ్జిహెచ్ ఎస్ - బొడ్డపాడు, రంగోయి, బాటుర ఖోఖోలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల - పలాస, రంగాయి, వాలీబాల్లో ఎస్.ఎఫ్ఎస్ - కామముగ్గ, రంగాయి ఆగ్స్ పోటీలకు ఎంపికయ్యాయి.





## 31 డివిజన్‌లో పింఛన్ల పంపిణీ

**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 30 (వార్త):** నగరంలోని 31 డివిజన్‌లో ఎన్టీఆర్ సామాజి పింఛన్లను డివిజన్ ఇన్‌చార్జ్ విభూది సూరిబాబు ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు పింఛనదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. స్థానిక సమస్యలును తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే దృష్టికీ తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు విభూది ఓం నమశివాయ, సుభాష్, కూటమి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో పేదలకు భరోసా



**పోలాకి, నవంబర్ 30(వార్త):** కూటమి ప్రభుత్వంతోనే పేదలకు భరోసా కలుగుతుందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం వనిత మండలం పంచాయతీ గజపతినగరం గ్రామంలో ఇంటింటికి పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు సామాజిక పింఛన్లు అందిస్తామన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికి వెళ్లి స్వయంగా పంపిణీ చేసి లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ గరిమెళ్ల రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, కాయ రవి, ధర్మాన అమ్మన్నాయుడు, మెండ రాము , కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 'పంచ వైష్ణవ క్షేత్రదర్శిని'కి 13 బస్సులు




**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 30 (వార్త):** కార్తీక మాసంలో పంచారామాలకు 13 బస్సు సర్వీసులు నడిపామని ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయకుమార్ తెలిపారు. శనివారం శ్రీకాకుళం బస్ స్టేషన్ నుంచి పంచారామాలకు 13 బస్సులు బయలుదేరాయి. ఈ బస్సులను జిల్లా ప్రజారవాణా అధికారులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబరు మాసంలో కూడా పంచవైష్ణవి క్షేత్రాలకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. డిసెంబరు 7, 14, 21, 28 తేదీల్లో శ్రీకాకుళం బస్ స్టేషన్ నుంచి రాత్రి 8 గంటలకు బస్సులు బయలు దేరుతాయన్నారు. ద్వారకా తిరుమల (వెంకటేశ్వరస్వామి), అంతర్వేది (శ్రీలక్ష్మీ నరసింహస్వామి), అప్పనపల్లి (శ్రీబాలబాలాజీ), గొల్లల మామిడాడ (కోదండ రామాలయం), అన్నవరం (శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి) ఆలయాల దర్శనం తర్వాత శ్రీకాకుళం చేరుకోవచ్చన్నారు. సూపర్ లగ్జర్ బస్సుల్లో టికెట్ ధర మనిషి ఒక్కంటికి రూ.2,150లుగా నిర్ణయించినట్లు తెలిపారు. టికెట్లు ఆన్లైన్లో www.apsrtconline.in ద్వారా, శ్రీకాకుళం బస్ స్టేషన్లో పొందవచ్చని సూచించారు. ఇతర వివరాలకు 99592 25608, 99592 25609, 99592 25610, 99592 25611 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## 'ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం'

**పలాస, నవంబర్ 30 (వార్త):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని, ఒకటో తేదీ సెలవు దినం కావడంతో ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. పలాస మండలం కేదారిపురం గ్రామంలో శనివారం ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, మత్సకార కార్పొరేషన్ డైరెక్టర్ కుత్తుం లక్ష్మణ్ కుమార్, ఎంపిడిఒ వసంత కుమార్, మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంఠ రావు, ఎపిఎం జాంబవతి, దువ్వాడ సంతోష్ కుమార్, బి నాగరాజు, వడ్డీ యాదగిరి, ఆళ్ళ కృష్ణారావు, దుర్యోధన, మాజీ ఎంపీటీసీ పాడి నారాయణ, వంకల కూర్మ రావు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీవెన్స్ ఫిర్యాదుకు రశీదులు ఇవ్వండి


**ఇచ్ఛాపురం, నవంబర్ 30 (వార్త):** ఇకపై ప్రతి సోమవారం మండల, మున్సిపల్ స్థాయి లో గ్రీవెన్సు సెల్ నిర్వహించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ అధికారులను ఆదేశించారు. తన క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన ప్రతి ఫిర్యాదుకి రసీదులు ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుల అర్జీలు పరిశీలించి తక్షణం పరిష్కార మార్గం చూపాలన్నారు.



## సైబర్ నేరాలపై పోస్టర్ ఆవిష్కరణ

**ఇచ్ఛాపురం, నవంబర్ 30 (వార్త):**ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో యువసూర్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యలు, సైబర్ నేరాల పై నెలరోజులు అవగాహన సదస్సులు నిర్వహణపై ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్స్‌ను వక్తలు ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు దేవేందర్ రెడ్డి, హైకోర్ట్ న్యాయవాది విశ్వనాథం పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, కార్మికులు, వలస కార్మికులు మత్తు పదార్థాలుకు అలవాటు పడడం వల్ల ఆరోగ్యాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. అక్రమంగా మాదక ద్రవ్యలు తరలించడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఐసీడీసీఐ పి ఓ నాగరాణి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు యువసూర్య ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ న్యాయవాది ఎం.రాంబాబు ముందుకురావడం అభినందనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి రెడ్డి, నాగరాజు పాత్రో, కోట రామారావు, దుర్గాప్రసాద్, శ్రీరాములు, అంగనవాడి సూపరవైజర్స్, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ



**ఇచ్ఛాపురం, నవంబర్ 30 (వార్త):** ప్రముఖ వ్యాపారవేత్త వీఎస్ఎం ఫౌండేషన్ చైర్మన్ వజ్రపు వెంకటేష్ అనూష దంపతుల కుమారుడు ఆశిష్, శ్రీరమ్యల వివాహం సందర్భంగా పట్టణంలో సుమారు రెండు వేల మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. వారి నుంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

## సామాజిక పింఛన్లు పంపిణీ



**ఇచ్ఛాపురం, నవంబర్30 (వార్త):** రామయ్య పుట్టుగలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ ఈదుపురంలో సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు ఈదుపురం గ్రామ సభలో ఇచ్చిన హామీ మేరకు ఈ పెన్షన్ కానుకను క్యాంప్ కార్యాలయం దగ్గర అందించారు. కార్యక్రమంలో నాయకులు దక్కత డిల్లీ రావు, ఎంపీడీఓ కె రామారావు, డి.కామేశ్వరరావు, కూటమి నేతలు బి రాజేంద్రప్రసాద్ అంబట ఈశ్వరరావు, యువరాజు. బోర, కేత్రవాసి బెహరా, అంబటి పురుషోత్తం, బసంతు బెహరా, అంబటి రాజారావు, సంజు రౌలో, భాస్కర్, నాయకులు పాల్గొన్నారు. అలాగే కేసుపురంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో బి శ్యామ్, మజ్జి గౌతమి, దున్న శంకర్, జి.భీమరాజు, బి.తిరుపతి, ఎస్ హేమసుందర్, బి.సంతోష్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు. అలాగే 16వ వార్డులో మాజీ కౌన్సిలర్ నాగరాజు పాత్రో పింఛన్లు పంపిణీ చేశారు.

## రిటైర్డ్ ఉద్యోగి ఔదార్యం

**వంగర, నవంబర్ 30 (వార్త):** రిటైర్డు ఉద్యోగి లావేటి రాంబాబు అరసాడ జడ్పీ హైస్కూలు విద్యార్థులకు రూ.15వేలు విలువగల క్రీడా దుస్తులు వితరణ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖండాపు జగదీశ్వరీ, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులతో పాటు ఎస్ఎంసీ చైర్మన్ అన్నంనాయుడు, ఎంపిటిసి సత్యంనాయుడు, మాజీ సర్పంచ్ ప్రతినిధి లచ్చుభుక్త కృష్ణమూర్తి, స్థల దాత కడుముల భుజంగరావు, రామారావు మాస్టారు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# 48 గంటల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు

* జిల్లా వ్యవసాయాధికారి త్రినాధస్వామి

**సంతబొమ్మాళి, నవంబర్ 30 (వార్త):** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యానికి సంబంధించి రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనూ నగదు జమ అవుతుందని జిల్లా వ్యవసాయాధికారి కె. త్రినాధస్వామి తెలిపారు. సంతబొమ్మాళి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ధాన్యపు కొనుగోలు ప్రక్రియలో షెడ్యూల్ ప్రాప్తికి ధాన్యం తెచ్చిన రైతులకు ట్రక్ షీట్ ఇచ్చిన వెనువెంటనే బయో మెట్రిక్ ద్వారా ఎఫ్.టి.ఓ కూడా జారీ చేయాలని, సత్వరం రైతుల ఖాతాల్లో సంబంధిత ధాన్యం సొమ్ము జమ అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి, టెక్కలి, కోటబొమ్మలి వ్యవసాయాధికారులు ఆర్. అప్పారావు, జి.రంగారావు, ఎస్.గోవిందరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు డి.సాయిరాజు, బి. సాయికిషోర్, ధాన్యపు కొనుగోలు కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు..





### రెల్లు రాల్చు పురుగును అదుపుచేయాలి

వరి పంటలో చివరి దశలో కోతలకు ముందు ఆశించే రెల్లురాల్చు పురుగును అదుపుచేయుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాధస్వామి రైతులకు సూచించారు. సంతబొమ్మాళి మండలం పాలతలగాం గ్రామంలో క్షేత్రసందర్శన చేసి వరికి ఆశించే రెల్లురాల్చు పురుగు యాజమాన్యంపై పలు సూచనలు చేశారు. సాధారణంగా ఆలస్యంగా కోతలకు వచ్చే వరి క్షేత్రాల్లో రెల్లురాల్చు పురుగు ఉనికి కనిపిస్తుందని, పగలు చేను దుబ్బులు మరియు నేల నెర్రెల్లో దాక్కుని రాత్రివేళల్లో దుబ్బు పైకి ప్రాకి ముందుగా రేకులను తిని తర్వాత కంకులను కొరకడం వలన కంకులు రాలిపోయి పొలం పశువులు మేసినట్లుగా అగుపిస్తుందని తెలిపారు. పొలంగట్లను కలుపు రహితంగా శుభ్రంగా ఉంచడం, పైరు పండేదశలో నీటి యాజమాన్యం తోపాటు చేనులో చదరపు మీటరుకు 4నుండి5 గొంగళి పురుగులు కనిపిస్తే సస్యరక్షణగా లీటర్ నీటికి క్లోరిపైరిఫాస్ 2.5మిలి లేదా ఎసిఫాట్ 1.5గ్రా లేదా మోనోక్రోటోఫాస్ 2.2మిలి కలిపి పిచికారీ చేసుకుని ఎకరాకు 200లీటర్ల మందునీటిని చేను బాగా తడిచేవిధంగా పిచికారీ చేసుకోవాలని సూచించారు. క్షేత్రసందర్శనలో సంతబొమ్మాళి, టెక్కలి, కోటబొమ్మాళి వ్యవసాయాధికారులు ఆర్.అప్పారావు, జి.రంగారావు, ఎస్.గోవిందరావు, వీఏఏ శ్రీవాణి, అభ్యుదయ రైతులు కొర్రాయి అప్పన్న, ఆవాల సంతోష్ పాల్గొన్నారు.

# పద్ధతి మార్చుకోండి.. లేకుంటే ఇంట్లో కూర్చోబెడతా

* డ్వామా పీడీ సుధాకర్
* 'ఉపాధి'లో అవకతవకలపై పీడీ ఆగ్రహం
* మందసలో సామాజిక తనిఖీ




**మందస, నవంబరు 30(వార్త):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొన్ని అవకతకలు జరిగినట్టు సామాజిక తనిఖీలో వెలుగుచూశారు. 2023-24 సంవత్సరానికి మందస మండలంలోని 41 పంచాయతీల్లో స్టేట్ రీసోర్స్పర్సన్ పొన్నపునాయుడు ఆధ్వర్యంలో 14మంది డీఆర్పీలు సోషల్ ఆడిట్లు గ్రామాల్లో నిర్వహించారు. దీనికి సంబంధించి మందస మండల కేంద్రంలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరిగింది. పంచాయతీల వారీగా ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్లకు ప్రజా వేదికలో సోషల్ ఆడిట్ టీం గుర్తించిన అక్రమాలపై డ్వామా పీడీ సుధాకర్ ప్రశ్నించారు. కొందరికి జరిమానా విధించారు. మరికొందరికి సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. పనులు, కొలతలు, నిర్మాణాల్లో తేడాలు ఉన్నట్టు సోషల్ ఆడిట్ బృందం వివరించింది. కొందరి వేతనదారులకు నిధులు ఉన్నప్పటికీ, నేటి వరకు చెల్లించకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది ఉద్యోగులు, సిబ్బంది రికార్డులు లేవని, అంచనాలు తీసుకురాలేదని చెప్పడంతో పీడీ అసహనం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోవాలని, లేకపోతే ఇంటి వద్ద కూర్చొనక తప్పదని పీడీ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. కాగా, మందస మండలం పెద్దది కావడంతో రాత్రి 9 గంటల వరకు ప్రజా తనిఖీ కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీఓ పైల సూర్యనారాయణ, ప్రొసీడింగ్ అధికారి రాధ, డీవీఓ స్వరూప, హెచ్ఆర్ మేనేజర్ శ్రావణ్, ఏపీడీ శ్రీనివాసరెడ్డి, ఏపీఓ బి.వి.హరికృష్ణ, టీసీ చింతా సురేష్వర్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు భావన దుర్యోదన, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతిలో నాట్య ప్రదర్శనకి ఇచ్ఛాపురం కళాకారులు

**ఇచ్ఛాపురం, నవంబర్ 30 (వార్త):** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుచానూరు పద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులకు మరోసారి చక్కని అవకాశాన్ని కల్పించింది. డిసెంబర్ 2,3 తేదీల్లో శిల్పారామం వేదికపై, 5న అమ్మవారి వాహన సేవలో చిన్నారుల కూచిపూడి నాట్య ప్రదర్శన జరుగుతున్నట్టు అకాడమీ అధ్యక్షులు చిన్నా గురుస్వామి తెలిపారు. నాట్య గురువు శృతి పట్నాయక్, నీలాపు శైలు, చాట్ల విజయలక్ష్మి, ఆసీపు శ్వేతా రాణి, కొరివి జాగృతి, నీలాపు ప్రీతి, నీలాపు కుసుమ, పల్లవి, నికిత, మధు శ్రీ, దీక్షిత, జైత్రి, కాత్యాయని, రాహిత్య, సంజన, స్రవంతి, హారిక, తనుశ్రీ, శోభన, జ్వాలా, సాయి అక్షిత, కావేరి, రమ్యశ్రీ, సౌమ్య, సాన్వికలు నృత్య ప్రదర్శన ఇవ్వనున్నారు.





## నాట్య కళాకారిణి శైలజకు సన్మానం

**మందస, నవంబరు 30(వార్త):** మందస పట్టణానికి చెందిన నాట్య కళాకారిణి, గురువు నారాయణశెట్టి శైలజకు శ్రీకాకుళంలో సన్మానించారు. గత 15 ఏళ్లుగా శైలజ నాట్యానికి అంకితమవుతూ, అందిస్తున్న సేవలకు గుర్తింపు గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ ఘనంగా సన్మానించింది. నాట్యంతో ఆకట్టుకుంటునే, ఎంతోమంది. నాట్య కళాకారులను తయారు చేయడంతో ఆమె ఎంతో కృషి చేస్తున్నారు. శ్రీకాకుళం ఎంఎల్ఏ గొండు శంకర్ చేతుల మీదుగా బాపూజీ కళామందిర్ శైలజతో పాటు ఆమె శిష్యురాలు పూనా డింపులు కూడా జీఈఓ అవార్డుతో సన్మానించారు. నాట్యంలో ఆమె ఈ ప్రాంతానికే మయూరిగా నిలిచారని, గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ అవార్డు అందుకోవడంలో అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ర్యాలీ

**పలాస, నవంబర్30(వార్త):** ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పలాస పట్టణంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బాడ వెంకట మోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.




# బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తా



- ✻ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు అందిస్తున్నాం
- ✻ జనవరి ఒకటి నుంచి కొత్త పెన్షన్
- ✻ సంక్రాంతి నాటికి గోతులు లేని రహదారుల నిర్మిస్తాం
- ✻ 9వేల కోట్లతో అమ్మకు వందనం నిధులు
- ✻ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

**సంతబొమ్మాళి, నవంబర్ 30 (వార్త):** నియోజకవర్గంలో ఏ మూలనైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే బెల్టు తీస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హెచ్చరించారు. గ్రామాలలో బెల్ట్ షాపులకు వేలంపాట వేసినట్టు నా దృష్టికి వస్తే, ఏ పార్టీ నాయకులైనా సరే సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందిస్తామని తెలిపారు. లక్కివలస గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పింఛనుదారుడు ఏదైనా కారణంతో వరుసగా రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా మూడో నెలలో మూడు నెలల పింఛన్ నగదును ఒకే సారి తీసుకోవచ్చన్నారు. వాలంటీర్లు కన్నా ముందే పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి డైరెక్ట్ గా డబ్బులు ఇచ్చాను ప్రజల అకౌంట్లో డబ్బులు వేశానన్న మాట తప్ప అన్ని వ్యవస్థలను గత ప్రభుత్వం చిన్న భిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. బోరుభద్ర నుండి సున్నాపల్లి వరకు డిపిఎం రోడ్డు అత్యవసర మరమ్మత్తులు గాను రూ.70 లక్షలు నిధులతో లక్కివలస వద్ద రోడ్డు పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. వంశధార కాలువకు సిమెంట్ రైలింగ్ చేసి హిరమండలం గొట్టా బ్యారేజ్ నుంచి నీరు వదిలితే 24 గంటల్లో మేఘవరం వచ్చి పడేటట్లు చేస్తున్నామని అన్నారు. 63 కోట్ల రూపాయలతో గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో సిమెంట్ రోడ్లను నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్డు, మండలానికి తారు రోడ్డు మండలం నుండి జిల్లాకు డబల్ రోడ్డు నిర్మాణం చేపడుతామని అన్నారు. సంక్రాంతి నాటికి గోతులు లేని రహదారులుగా నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. గతంలో ట్రాక్టర్ ఇసుక ఎనిమిది వేలు ఉంటే ఇప్పుడు 2500 రూపాయలకు ఇసుక దొరుకుతుందన్నారు. 165 కోట్ల రూపాయలతో నరసన్నపేట నుండి వయా పిన్నింటి పేట నౌపడ పూండి మీదుగా వెంకటాపురం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. 460 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో ప్రతి ఇంటికి 24 గంటలు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మూలపేట పోర్ట్‌కు అనుబంధంగా 8 ఎకరాల్లో అనేక పరిశ్రమలు, టూరిజం పార్కులు, ఇతర సంస్థలు వస్తాయని దీంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. పెట్రో కెమికల్ ఫ్యాక్టరీ రావడం వలన 60 వేల కోట్లు పెట్టుబడి వస్తుందని తెలిపారు. విద్యుత్ చార్జీల పెంపు గత ప్రభుత్వ పాపమేనని అన్నారు. ఒక లక్ష 50 వేల కోట్ల రూపాయలు విద్యుత్ మీద అప్పులు తెచ్చారని దీంతో ప్రజల పైన భారం పడుతున్నదని అన్నారు. విద్యార్థులకు అమ్మకు వందనం ఇచ్చేందుకు రూ.9 వేల కోట్లు నిధులు సమకూరుస్తున్నామని చెప్పారు. అంతకుముందు బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డాక్టర్, సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేశారు. తరువాత బోరుభద్ర లో నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండర్కర్ టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, మాజీ ఎంపీపీ సిహెచ్ ధర్మార్జునరెడ్డి, అట్టాడ రాంప్రసాద్, జీరు భీమారావు, సూరాడ ధనరాజు, కర్రి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికవర్ వైద్యులకు అభినందన



**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 30 (వార్త):** ప్రమాదంలో గాయపడిన మహిళా హోంగార్డు రేవతికి సహృదయంతో మెరుగైన వైద్యాన్ని అందించి, ఆమె కుటుంబ సభ్యుల సంతోషానికి కారకులైన మెడికవర్ యాజమాన్యం, వైద్యులకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి సన్మానించారు. ఎస్పీ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యులు రోగులు పట్ల మానవత్వం చూపిస్తారని విన్నానని అది నేను జిల్లాల్లో నేడు కళ్లారా చూశానన్నారు. డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ పోలీసులు వైద్యులకు ఎల్లప్పుడూ అవినాభావ సంబంధం ఉంటుందని ఆపదలో ఉన్న ప్రతి పోలీసుకి సహాయ సహకారాన్ని అందించడానికి మా సంస్థ మా యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు. ప్రతి ఏటా హోంగార్డుల సంక్షేమం నిమిత్తం హోంగార్డుల హెల్త్ ఇన్సూరెన్స్‌కు రెండు లక్షల రూపాయలు వారి సంక్షేమ నిధికి అందజేస్తానని ప్రకటించారు. అనంతరం మెడికవర్ యాజమాన్యం వైద్యులు డాక్టర్ దానేటి శ్రీధర్, డాక్టర్ మురళీధర్ రావు, డాక్టర్ శివ సుందర్, డాక్టర్ సాగరిక, డాక్టర్ పి.శ్రీకాంత్‌లను ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి దుశ్శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ పివి రమణ, డీఎస్పిలు వివేకానంద, అప్పారావు, ఎస్బి సిఐ ఇమ్మాన్యువల్ రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## జ్ఞానభారతిలో సద్భావన దినం




**ఇచ్ఛాపురం, నవంబర్ 30 (వార్త):** జ్ఞాన భారతీ పాఠశాల దివంగత పరిపాలన అధికారి ప్రేమ్ సర్తాజ్ ఖాన్ జయంతిని పురస్కరించుకొని సద్భావనా దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో స్నేహ భావాన్ని, పరోపకారాన్ని, సహకారాన్ని పెంపొందించే వినోదాత్మక క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం విద్యార్థులలో స్నేహ భావాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఇందు భూషణ్ పండా, హెడ్ మిస్ట్రెస్ రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్ బెహరా, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్, పిఈటి కైలాస పండా తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు అవగాహన అవసరం




**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 30(వార్త):** యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాల నిర్మూలనకు అవగాహన అవసరమని రెండో పట్టణ ఎస్ఐ రామారావు అన్నారు. శనివారం స్థానిక కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణకు సంకల్పం అవగాహన సదస్సు నిర్వ హించారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్ ఎక్కువగా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత మాదకద్రవ్యాలు బారిన పడ కుండా తగిన చర్యలు తీసుకోవాలని, తెలిసి, తెలియని వయసులో మాదకద్రవ్యా లకు యువత అలవాటుపడటం ద్వారా విపరీతమైన సమస్యలు ఎదుర్కొంటున్నా రని, యువత మాదకద్రవ్యాలు పట్లతగిన జాగ్రత్తతో వ్యవహరించి వాటికి అలవాటుపడకుండా తగినచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బి.యస్.చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ జి.జి.వి సుబ్రహ్మణ్యం ఎన్.యస్.యస్ పిఓ ఎం.నాగభూషణరావు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన సుడా చైర్మన్



**టెక్కలి, నవంబర్ 30 (వార్త):** శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) చైర్మన్‌గా కొరికాన రవికుమార్ ఈ నెల 5న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. శ్రీకాకుళం నగరంలోని ఆనందమయ ఫంక్షన్ హాల్లో గురువారం జరగనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును టెక్కలిలో కలిసి రవికుమార్ ఆహ్వానించారు. మంత్రితో పాటు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లను శనివారం ఉదయం ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం తనపై నమ్మకంతో సుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని తెలుపుతూ మంత్రికి రవికుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం




**పలాస, నవంబర్ 30 (వార్త):** పలాస గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఎయిడ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఎయిడ్స్‌కు చికిత్స లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. కళాశాల మైదానంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.మధు, జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు, రెడ్ రిబ్బన్ అధికారి నరసింహులు ఆధ్వర్యంలో విద్యార్థులు రెడ్ రిబ్బన్ ఆకృతిలో మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి.వి.రమణ, అధ్యాపకులు శ్రీనివాస పట్నాయక్, ఎం.హరి ప్రసాద్, బి.కోదండరావు, వై రాజేష్, తిరుపతిరావు, రాజేష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని తీర్చిదిద్దుదాం

**పలాస, నవంబర్ 30 (వార్త):** పలాస కాశీబుగ్గ జంట పట్టణంలో శనివారం మత్తు పదార్థాల వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కాశీబుగ్గ పాత బస్టాండ్ వరకు భారీ ర్యాలీ గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ ర్యాలీని ఉద్దేశించి బోనెల గోపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల మానసికంగా, శారీరకంగా ఇబ్బందులు పడతారన్నారు. ఏపీ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడవాలన్నారు. సీనియర్ నాయకులు దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టి మత్తు పదార్థాల వాడకాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఈగల్ అనే ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం ఆర్‌డీఎక్స్ డాన్స్ అకాడమీ రాజు డాన్స్ మాస్టర్ పర్యవేక్షణలో ఎన్‌సీసీ విద్యార్థుల నాటిక, నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ సాహిదాభి, ఎక్సైజ్ కానిస్టేబుల్స్ కృష్ణారావు, ధర్మారావు, కాంతమ్మ, సిఐటియు గణపతి, సిపిఎం నాయకులు చాపర వేణుగోపాల్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిల వినోద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాజు, జిల్లా ఐద్వా నాయకురాలు జి.సుగుణావతి, భాగ్యలక్ష్మి, ఐటిఐ ప్రిన్సిపాల్ పైల జవహర్, ఆంధ్రప్రదేశ్ జీడి రైతాంగ నాయకులు తెప్పల అజయ్ కుమార్, కార్మిక నాయకులు డి శ్రీనివాస్, ఏపీ ఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరావు, దిలీప్ శంకర్, జి కే ప్రసాద్, ఆర్టీసీ నాయకులు మెట్ట సూర్యనారాయణ , గ్రీన్ ఆర్మీ సభ్యులు నూకల హేమ సుందర్, మాజీ సైనికులు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Working Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546